


## మాజీ మంత్రులకు కృతజ్ఞతలు

కడ్తాల్, ఏప్రిల్ 5: మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావుతోపాటు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డిని శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్‌నాయక్ ఆధ్వర్యంలో మండల బీఆర్‌ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 3న కడ్తాల్ మండలంలోని ముద్విన్, మర్రిపల్లి, ఏక్వాయిపల్లి, బోయిన్‌గుట్ట తండాలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు గానూ వారికి పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపినట్లు దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మాజీ మంత్రులను కలిసిన వారిలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు రాంబాల్‌నాయక్, చరికొండ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహాగౌడ్, నాయకులు అంజినాయక్, ఈశ్వర్‌నాయక్, శ్రీనునాయక్, ప్రశాంత్ ఉన్నారు.

## శ్రీరామ నవమిని శాంతియుతంగా జరుపుకోవాలి

**శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు**

కొత్తూరు, ఏప్రిల్ 5: శ్రీరామనవమి వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు సూచించారు. కొత్తూరు మండల పరిధిలోని ఇన్ముల్‌నర్వలో సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శంషాబాద్ ఏసీపీ శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరామనవమిని శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. సీతారాముల శోభాయాత్రను కూడా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామ ప్రజలు సంయమనంతో వ్యవహరించాలన్నారు. ఊరేగింపు సమయంలో డీజే బాక్స్‌లకు అనుమతి లేదన్నారు. వాటిని వినియోగిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ముస్లిం, హిందూ మత పెద్దలు, నందిగామ సీఐ ప్రసాద్, ఎస్ఐ మరళీగౌడ్, కొత్తూరు పోలీసులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాసరావు

## భీమ్‌దీక్ష ముగింపు సభ జయప్రదం చేయండి

మాడ్గుల, ఏప్రిల్5: తలకొండపల్లి మండలంలో ఏప్రిల్ 13న జరిగే భీమ్‌దీక్ష ముగింపు సభను జయప్రదం చేయాలని మాడ్గుల బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాల్‌పోస్టర్‌ను స్వేరోస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులతో కలసి ఆయన విడుదల చేశారు. ఆ సభకు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్‌ఎస్ ముఖ్యనాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలోని స్వేరోస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శివకుమార్, తెలంగాణ బ్లాక్ వాయిస్ సంస్థ చైర్మన్ శ్రీధర్ గోవింద్, బీఆర్‌ఎస్ నాయకులు లాలయ్యగౌడ్, యాదయ్య, బ్రహ్మంగౌడ్, చందు, రాజు, సాయిబాబా, అశ్విన్, కిరణ్, మల్లేశ్, తానేశ్, పురుషోత్తం, రాములు పాల్గొన్నారు.



# మహనీయుడు జగ్జీవన్‌రామ్

**ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి**
**నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, పలు సంఘాల నేతలు**


**బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని పలు పట్టణ, గ్రామాల్లోని ఆయన విగ్రహానికి శనివారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, దళిత, ప్రజాసంఘాల నాయకులతో పాటు ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అని కొనియాడారు.**



ఇబ్రహీంపట్నంలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు

షాద్‌నగర్‌టౌన్ : పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి శనివారం మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, దళిత, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ వెంకట్రాంరెడ్డి, నాయకులు చెన్నయ్య, కృష్ణారెడ్డి, రఘు, శ్రీనివాస్, శ్రీశైలం, కరుణాకర్, రాజేశ్వర్, మాధవులు, మురళీ, శేఖర్, నీరటి వాసు, దళిత, ఉద్యోగస్తులు సిద్ధార్థ, నర్సింహులు, రాజు, జంగయ్య, వెంకటయ్య, నర్సింహులు పాల్గొన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి షాద్‌నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్ మాజీ కౌన్సిలర్లు, నాయకులతో నివాళులర్పించారు. వారి వెంట మాజీ కౌన్సిలర్లు యుగేందర్, ప్రతాప్‌రెడ్డి, నర్సింహా, నాయకులు నారాయణరెడ్డి, శంకర్, సుధీర్, శేఖర్, రఘునాథ్‌యాదవ్, రవియాదవ్, అశోక్, అభిలాష్, శివ, రాఘువేందర్, శ్రీకాంత్ ఉన్నారు.

**మొయినాబాద్ :** మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కంజర్ల శేఖర్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు అనంతరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, నాయకులు మాల స్వామి, షాబాద్ దర్శన్‌లు, సునీల్, షాబాద్ ప్రవీణ్, కె భాస్కర్, రాజు గౌడ్, మహేందర్‌యాదవ్ నివాళుర్పించారు. అదే విధంగా చిన్నమంగళారం గ్రామంలో స్వేరో సర్కిల్ జిల్లా నాయకులు నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు విష్ణుగౌడ్, రాములు నివాళులర్పించారు.



మొయినాబాద్‌లోని హిమాయత్‌నగర్ చౌరస్తాలో జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కోంపల్లి అనంతరెడ్డి

**కడ్తాల్ :** పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో ఏర్పాటు చేసిన జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి యువజన సంఘం, వివిధ పార్టీలకు చెందిన నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జగ్జీవన్‌రామ్ యువజన సంఘం అధ్యక్షుడు మహేశ్, ఏఎంసీ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘువేందర్ పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి వేర్వేరుగా నాయకులతో కలిసి చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు ఆంజనేయులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్యగౌడ్, వైస్ చైర్మన్ రాములు, మాజీ వైస్ చైర్మన్ నర్సింహులు, గిరిధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మాజీ డైరెక్టర్ యాదగిరి, మాజీ ఉప సర్పంచ్‌లు శ్రీనివాస్‌యాదవ్, యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, మల్లారెడ్డి నాయకులు ప్రభులింగం, రామస్వామి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



చేవెళ్ల టౌన్: జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

**యాచారం :** యాచారం, గున్‌గల్, నందివనపర్తి, మొండిగౌరెల్లి తదితర గ్రామాల్లో దళిత సంఘాల నాయకులు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణ, కృష్ణ, జంగయ్య, మహేశ్, లింగం పాల్గొన్నారు.

**తుర్కయాంజాల్ :** మున్సిపాలిటీ పరిధి రాగన్నగూడలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ సంఘం నాయకులు బాబు జగ్జీవన్‌రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, వంశీ, భీంరెడ్డి, రవి, సురేశ్, శివ, వెంకటేశ్, భాను పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో..**

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపాలిటీ చౌరస్తాలో..**

మున్సిపాలిటీ చౌరస్తాలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకుడు చిన్నయ్య, తుర్కయాంజాల్ రైతుసేవా సహకార సంఘం మాజీ డైరెక్టర్ అశోక్ నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆనంద్‌రెడ్డి, శ్రీశైలం, గౌతమ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

**షాబాద్ :** మండల కేంద్రంలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంజీవరెడ్డి, నాయకులు జనార్దన్‌రెడ్డి, స్వామి, గౌరీశ్వర్, ప్రభాకర్‌రెడ్డి, ఏండీ అన్వర్, సుభాష్‌రెడ్డి, జంగయ్య, రఫీక్, రామచంద్రయ్య, వీరారెడ్డి, అంజిరెడ్డి, నర్సింహులు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**మాడ్గుల :** మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో పాలమూరు వలస కూలీల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాలమూరు వలస కూలీల సంక్షేమ సమితి అధ్యక్షుడు రాములు, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నయ్య, యాదయ్య, మహేశ్, జగన్, తిరుపతి, లింగం, నరసింహ, సాయి, జంగయ్య, చంద్రయ్య, శేఖర్, మహేందర్, సైదులు, సత్యనారాయణ, శ్రీశైలం పాల్గొన్నారు.

**నందిగామ:** నందిగామ ఎస్సీ కాలనీలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ముకృష్ణ, పీఏసీఎస్ డైరెక్టర్ సురేశ్, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు స్వామి, నాయకులు రమేశ్, నర్సింహ, సతీశ్, శ్రీకాంత్, మహేశ్, స్వామి, మహేందర్, చందు, నరేశ్, రాఘువేదంద్, విఠల్, రవి, రాజు, శివ, నవీన్ పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో బీఆర్‌ఎస్ రంగారెడ్డిజిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్‌రెడ్డి బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పించారు. అలాగే, ఇబ్రహీంపట్నం, మంచాల, యాచారం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాల్లో జగ్జీవన్‌రామ్ జయంతిని ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు నిర్వహించారు.

**మంచాల:** మండల కేంద్రంలో పలు పార్టీల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ జయంతిని నిర్వహించారు.

**పెద్దఅంబర్‌పేట :** బాబూ జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని పెద్దఅంబర్‌పేటలోని మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ సుమంత్‌కుమార్, మేనేజర్ కిరణ్‌కుమార్ తదితరులు నివాళులర్పించారు.

**కేశంపేట :** మండల పరిషత్ ఆవరణలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి నివాళులర్పించి మాట్లాడారు. అదేవిధంగా కేశంపేట ముఖ్యకూడలిలోని బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి అఖిల పక్ష నేతలు నివాళులర్పించారు. కార్యక్రమంలో భాస్కర్, వీరేశం, జగదీశ్వర్, భాస్కర్‌గౌడ్, రమేశ్, మండల పరిషత్ కార్యాలయం అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

**చేవెళ్ల రూరల్ :** శంకర్‌పల్లి పురపాలక సంఘం కార్యాలయంలో కమిషనర్ యోగేశ్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ మేనేజర్ అంజన్‌కుమార్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



షాద్‌నగర్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, దళిత, ప్రజా సంఘాల నాయకులు




శంకర్‌పల్లి మున్సిపల్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమిషనర్ యోగేశ్

## బలవంతపు ఫార్మా భూ సర్వేను ఆపాలి

యాచారం, ఏప్రిల్5: ఫార్మా భూ బాధితులకు న్యాయం జరిగే వరకు సీపీఎం రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పి. అంజయ్య అన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కరించకుండా చేపడుతున్న ఫార్మా భూముల సర్వేను వ్యతిరేకిస్తూ శనివారం సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫార్మా రైతులకు ప్లాట్లు ఇవ్వకుండా పోలీసుల బందోబస్తుతో బలవంతంగా సర్వే చేసి కంచె ఏర్పాటు చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. దీనిని సీపీఎం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. వెంటనే సర్వే పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కోర్టులో ఫార్మాకు అనుకూలమని చెప్పి రైతులకు మాత్రం ఫార్మాను రద్దు చేశామని చెప్పి రేవంత్‌రెడ్డి రైతులను మోసం చేస్తున్నట్లు ఆయన మండిపడ్డారు. ఫార్మాసిటీని రద్దు చేస్తే అధికారికంగా జీవోను విడుదల చేయాలన్నారు. గతంలో ఫార్మాకు భూములిచ్చిన నిర్వాసితులకు ఇంటికో ఉద్యోగం, ఎకరాకు 121గజాల ఇంటి స్థలం ఇస్తామని చెప్పారని, ఇచ్చిన మాట ప్రకారం ఇంటికో ఉద్యోగం, ప్లాట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫార్మాకు ఇవ్వని 2200 ఎకరాల భూములకు సంబంధించి టీఎస్ఐఐసీ పేరును తొలగించి తిరిగి రైతుల పేర్లను ఆన్‌లైన్‌లో ఎక్కించాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల సమస్యలపై త్వరలో పాదయాత్రను నిర్వహించనున్నట్లు తెలిపారు. యాచారం నుంచి రైతులతో కలెక్టరేట్‌కు పాదయాత్ర చేపాట్టాలని చూస్తే, ఐపీఎల్ పేరుతో పాదయాత్రకు పర్మిషన్ ఇవ్వక పోవడం సిగ్గు చేటన్నారు. పాదయాత్రకు ఇవ్వలేని బందోబస్తును ఫార్మా సర్వేకు వందలాది పోలీసులతో ఎలా ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తనను నమ్మి ఓట్లేసిన ఫార్మా రైతులకు న్యాయం జరిగేందుకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు యాదమ్మ, భూషణ్, యాదయ్య, జంగయ్య, యాదయ్య, పెంటయ్య, జాహంగీర్ పాల్గొన్నారు.



యాచారం : మేడిపల్లిలో మాట్లాడుతున్న సీపీఎం జిల్లా నాయకుడు అంజయ్య

## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, ఏప్రిల్ 5 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజలు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా అధికారి శ్రీనివాస్‌రావు, ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దార్ సుదర్శన్‌రెడ్డి, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు శేఖర్‌గౌడ్, మాజీ ప్రజాప్రతినిదులు, రేషన్‌డీలర్లు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి

కేశంపేట, ఏప్రిల్ 5: యువత రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలు కాపాడి ప్రాణదాతలుగా నిలవాలని యువసత్తా యూత్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో రక్త నిల్వల కొరత తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత యువతపైనే ఉందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన భైర్ఖాన్‌పల్లి గ్రామ యువకులు విజయ్‌కుమార్, శివకుమార్, అశోక్, వెంకటేశ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు బాలు, నర్సింహ, రాములు, రమేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ముస్సిపాలిటీ పరిధి కుంట్లూరు చౌరస్తాలో పారుతున్న మురుగుపై 'రోడ్డంతా దుర్వాసనే..' శీర్షికన వచ్చిన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. శనివారం పారిశుద్ధ్య సిబ్బంది మ్యాన్‌హోల్‌ను సరిచేశారు. మురుగు పారకుండా చర్యలు చేపట్టారు.

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

\- పెద్దఅంబర్‌పేట, ఏప్రిల్ 5

## చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి

మొయినాబాద్, ఏప్రిల్ 5 : ఇంట్లో కాలు జారి కిందపడిన ఓ వృద్ధుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మొయినాబాద్ పోలీస్‌స్టేషన్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడిపల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి అంజయ్య(75) ఈ నెల 3వ తేదీన 5 గంటల సమయంలో ఇంట్లో కాలు జారి కిందపడటంతో తలకు బలమైన దెబ్బ తగిలింది. మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఉస్మానియా దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. కుమారుడు బాల్‌రాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత



మాడ్గుల, ఏప్రిల్ 5: రేషన్ బియ్యం అక్రమ రవాణ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మాడ్గుల సీఐ వేణుగోపాల్‌రావు అన్నారు. మండల పరిధిలోని శనివారం నాగిళ్ల గ్రామ శివారులో ఆటోలో 9 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా, పోలీసులు గమనించి తనిఖీ చేయగా రేషన్ బియ్యాన్ని గుర్తించారు. ఆటోను పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్ మహేశ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.

## కొత్తూరు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**సెంట్రల్ లైటింగ్‌సిస్టంను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

కొత్తూరు, ఏప్రిల్ 5: కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని పూలే విగ్రహం నుంచి వై జంక్షన్ వరకు నూతనంగా నిర్మించిన రోడ్డుపై సెంట్రల్ లైటింగ్‌సిస్టంను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శనివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వే బ్రిడ్జిపై కూడా త్వరలో లైటింగ్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు. రాజకీయలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ, మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ కొస్గి శ్రీనివాసులు, హరినాథ్‌రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకుడు దేవేందర్‌యాదవ్, నాయకులు, వీరమోని దేవేందర్, యాదయ్య, జనార్దనచారి, శ్రీను పాల్గొన్నారు.



సెంట్రల్ లైటింగ్ సిస్టంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## సజావుగా ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

కడ్తాల్, ఏప్రిల్ 5: మండల కేంద్రంలోని ఫార్చ్యూన్ బట్టర్‌ఫ్లై సీనియర్ సెకండరీ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్-2025 ప్రవేశ పరీక్ష సజావుగా ముగిసింది. మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4:30 గంటల వరకు జరిగిన ప్రవేశ పరీక్షకు, మొత్తం 1,200 విద్యార్థులకుగానూ 270 మంది గైర్హాజరైనట్లు పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ సంజీవ్ నాంపల్లి, అబ్జర్వర్లు శ్రీనివాస్, భరత్, మమతదేవి తెలిపారు.



పరీక్షా కేంద్రం వద్ద హాల్ టిక్కెట్లను పరిశీలిస్తున్న సిబ్బంది

## యూరియా లారీ బోల్తా..



కేశంపేట, ఏప్రిల్ 5: యూరియా లారీ బోల్తా కొట్టడంతో డ్రైవర్‌కు తీవ్ర గాయాలైన ఘటన కేశంపేట మండలంలో శనివారం వెలుగు చూసింది. స్థానికుల కథనం ప్రకారం.. 450 బస్తాల యూరియా లోడ్‌తో లారీ షాద్‌నగర్ వైపు నుంచి కేశంపేట మండల కేంద్రంలోని శ్రీనివాస ట్రేడర్స్‌కు బయలుదేరిందన్నారు. ఈ నేపథ్యంలో మార్గమధ్యంలో అల్వాల - తులవానిగడ్డ గ్రామాల శివారుల్లోని వంతెనవద్దకు రాగానే భారీ మలుపు కారణంగా వాహనం ఒక్కసారిగా అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్ బోరబండకు చెందిన డ్రైవర్ అయ్యూబ్ తీవ్రంగా గాయపడ్డాడని, గమనించిన స్థానికులు క్షతగాత్రుడిని షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించారని తెలిపారు. ప్రమాద స్థలాన్ని కేశంపేట పోలీసులు సందర్శించారు.

## బోల్తా కొట్టిన టవేరా

**పలువురికి గాయాలు**



చేవెళ్ల రూరల్, ఏప్రిల్ 5 : రోడ్డు టర్నింగ్ పాయింట్ వద్ద డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో టవేరా వాహనం అదుపుతప్పి బోల్తా పడిన ఘటన శంకర్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనం కార్యక్రమానికి శనివారం తాండూరు నుంచి వస్తున్న రైతుల వాహనం శంకర్‌పల్లి మండల పరిధి ఏల్వేర్తి గ్రామ సమీపంలో రోడ్డు టర్నింగ్ పాయింట్ వద్ద డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌తో సహా 8 మందికి గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

కేశంపేట, ఏప్రిల్ 5: అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను కేశంపేట పోలీసులు శనివారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. సీఐ నరహరి తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని నిర్దవెల్లి వాగులో కొందరు అక్రమంగా ఇసుకను తవ్వి పలు గ్రామాల్లోని ప్రజలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే తెల్లవారుజామున 4గంటల ప్రాంతంలో నిర్దవెల్లి - శ్యాంరావుతండా వైపు అక్రమంగా ఇసుక లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్‌ను పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసులు శ్రీశైలం, పర్వతాలు గుర్తించారని, ఇసుక రవాణాకు సంబంధించి ఎలాంటి పత్రాలు డ్రైవర్ మహేశ్ చూపలేదని తెలిపారు. ఈ విషయమై ఇసుక ట్రాక్టర్‌తోపాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు. ఎవరైనా మట్టి, ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.